# శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిద్దాం

...పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 21:** బ్రిటిష్ కాలం నాటి మేకాలె ప్రవేశపెట్టిన బానిస విద్యను రూపుమాపి శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి విద్యార్థులకు పిలుపునిచ్చారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పిడిఎస్యు జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి విధానాన్నే నేటి పాలకులు అవలంబించడం వల్ల విద్యార్థి యువత బానిస విద్యా విధానాన్ని అభ్యసించి మేధో బానిసలుగా తయారవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఈ విద్యా విధానాన్ని పూర్తిగా రూపుమాపి శాస్త్రీయ విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పిడిఎస్యు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అంగడి కరుణాకర్(ఆలేరు) ఉపాధ్యక్షుడిగా తుంగ శ్రవణ్ కుమార్(రాజపేట) కార్యదర్శిగా బూడిద శ్రవణ్ కుమార్(యాదగిరి గుట్ట) సహాయ కార్యదర్శిగా అంగడి సూర్యం (ఆలేరు) కోశాధికారిగా నాగెల్లి ప్రశాంత్(పోచంపల్లి) కార్యవర్గ సభ్యులుగా బరిగె శివ(యాదగిరి గుట్ట) సిరిపంగి శివ(సంస్థాన్ నారాయణపురం) పంగ సుధీర్(ఆలేరు) కొమ్ము చంటి(పోచంపల్లి) పంగ కల్పన(ఆలేరు)తో పాటు మొత్తం 13 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

## భారత్ బంద్ లో భాగంగా

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 21:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలలు మాల మహానాడు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దుబ్బాక నవీన్ అన్నారు దేశంలోని అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి బహుజన సమాజ్ పార్టీ మాయావతి లోక్ జనశక్తి పార్టీ కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే చంద్రశేఖర్ ఆజాద్ మాల మహానాడు మాల సంఘాల జేఏసీ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అలాగే ఉత్తర భారత దేశంలోని మాదిగలంతా ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని దుబ్బాక నవీన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంజాబ్ హైకోర్టు ఐదుగురు జడ్జిలు సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ఆర్టికల్స్ ప్రకారమైతే వర్గీకరణ చెల్లదని చెప్పాయో అవే ఆర్టికల్స్ ప్రకారం ఇప్పుడు వర్గీకరణ చేయొచ్చని చెప్పడం విడ్డూరం అని అన్నారు రాజ్యాంగ సవరణ జరగకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు సుప్రీంకోర్టు తీర్పు క్రిమి లేయర్ ను అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు వెంటనే ఎస్సీ వర్గీకరణను క్రిమి లేయర్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మారమ్మ ఆనాడు జనరల్ సెక్రెటరీ దుబ్బాక నవీన్ జాతీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్ కుత్బుల్లాపూర్ మాజీ దళిత సంఘాల చైర్మన్ సత్యనారాయణ తెలంగాణ స్టేట్ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లవ కుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రమేష్ వినోద్ హెచ్ఎంటి కుమార్ కరాటి శంకర్ ఆగమయ్య రాజశేఖర్ ఖమ్మం బుచ్చయ్య నర్సింహులు సత్యనారాయణ మిట్కాన్ కూడా బాలయ్య రామకృష్ణ నరహరి అనిత సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలి



**షణ్ముఖ వెలుగు జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 21:** ఎస్సీ ఎస్టీలకు ప్రస్తుతం కల్పిస్తున్న రిజర్వేషన్ కోటాలో మార్పులు చేస్తూ వర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాజాగా ప్రకటించిన తీర్పులపై మాల ఉప కులాలు సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ ఎస్టీల లో విభజన ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో రిజర్వేషన్ ల రక్షణ కోసం పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భారత్ బంద్ కు పిలుపునిచ్చింది. ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం ఇచ్చిన తీర్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని మాల ఉప కులాల సామాజిక వర్గాల నేతలతో పాటు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు సుప్రీం ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ భారత్ బంద్ కు పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాల్లోనూ సంపూర్ణ భారత బంద్ పాటించాలంటూ కోర్టు తీర్పును వ్యతిరేకించా లంటూ కోరారు. ఈ నేపథ్యంలో లో దేశవ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. కాగా నిన్నటి భారత్ బంద్ లో భాగంగా ఎమర్జెన్సీ సర్వీసులు, అంబులెన్స్ సేవలు, వైద్య సేవలకు మినహాయింపు ఇచ్చినట్లు బంద్ నిర్వాహకులు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భారత్ బంద్ పిలుపు మేరకు జగిత్యాల జిల్లాలో అన్ని వర్గాల వ్యాపార విద్యా సంస్థల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించారు. అదే విదంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జెఏసి కమిటీ సభ్యులు జగిత్యాల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జగిత్యాల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో మద్దెల నారాయణ కొప్పుల వెంకటరమణ చిత్తారి ప్రభాకర్ కంటె అంజయ్య మ్యాదరి శ్రీహరి కాయితి శంకర్ కారంగుల వసంత రావు నర్రా రాజేందర్ గిద్దె శంకరయ్య కడమంద కమలాకర్ కూనమల్ల రాజం మ్యాదరి రమేష్ బొల్లం రమేష్ ఎలమద్రి కిషోర్ నల్ల రవీందర్ బి. గంగాధర్ బి. శ్రీనివాస్ మద్దెల రాజశేఖర్ రత్నాకర్ చిన్నల్ల సుమన్ వేల్పుల ప్రవీణ్ మెరుగు లక్ష్మణ్ కోడి పెల్లి సురేష్ మళ్లపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.


# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

...ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 21:** గత 20 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నామని తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు బుధవారం ఔట్ సోర్సింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలకు తోడు పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి వేతనాలు అందక తమ జీవనాన్ని కొనసాగించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ శానిటైజర్ ఆయుష్ ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు

## త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ని సన్మానించిన బిజెవైఎం రాష్ట్ర నాయకులు రాము యాదవ్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 21:** త్రిపుర గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన నల్లు ఇంద్రసేనారెడ్డి మొదటిసారి సొంత నియోజకవర్గం తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి రావడంతో వారికి మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సన్మానం చేశారు. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి విద్యార్థి దశ నుండి నమ్మిన సిద్ధాంతం కోసం ధర్మం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన సామాన్య కార్యకర్త నుండి మూడుసార్లు శాసన సభ్యులుగా ఎన్నికై రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి బిజెపి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి దేశంలోనే అత్యున్నత గౌరవస్థానం త్రిపుర గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించడం మాలాంటి కార్యకర్తలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్ర బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా తుంగతుర్తి మండల అధ్యక్షులు గాజుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణను కలిసిన టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు షా నూర్ బాబా



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 21:** తెలంగాణా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో క్రాస్ టాక్ విత్ మంద కృష్ణ మాదిగ జర్నలిస్టు లతో ముఖా ముఖి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎండి షా నూర్ బాబా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ను ప్రత్యేకంగా కలిసి అభినందనలు అందించారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం అనిర్వచనీయమైనదని కొనియాడారు. పోరాటంలో వెనుకంజ వేయకుండా ముందుకెళ్లిన మందకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తి ఎందరికో ఆదర్శంగా నిలిచిపోతుందని షా నూర్ బాబా పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బంధుమిత్రుల ఆర్థిక సాయం

మానవత్వం చాటుకున్న బంధువులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన కవిత గత కొద్దిరోజుల క్రితం మృతి చెందారు మృతి చెందిన కుటుంబానికి వారి బంధువులు ముప్పై ఆరు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు ఆ కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అడ్డ గూడూరు పట్టణానికి చెందిన నీలం నవీన్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రానికి చెందిన నీలం నవీన్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టర్ రేట్ పొందాడు. డాక్టర్ కనకదుర్గాంబ పర్యవేక్షణలో స్టడీ ఆన్ స్కాలస్టిక్ బ్యాక్ వార్డెనేస్ ఆఫ్ హైస్కూల్ స్టూడెంట్స్ ఇన్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ ప్రధానం చేశారు. అంతే కాకుండా గిరిజన సంక్షేమ కళాశాలలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించి విధులు నిర్వహిస్తున్నారు. తన విజయంలో తన కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలియజేశాడు. నవీన్ కుమార్ ను కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్థులు అధ్యాపకులు మిత్రులు తదితరులు అభినందించారు

